క్లుప్తంగా...

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం



పూజలు చేస్తున్న నరహరిచారి తదితరులు

జియాగూడ: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధిస్తుందని జియాగూడ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి అన్నారు. శ్రావణ మాసం చివరి సోమవారం పురస్కరించుకుని సిద్దులగుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే విజయానికి బాటలు వేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్వాన్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మంగి కిశోర్ కుమార్ డీజీ గోపాల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

14న కృష్ణయ్య దంపతులకు పురస్కార ప్రదానం

గన్‌ఫౌండ్రీ: ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగేశ్వరావు శతజయంతిని పురస్కరించుకుని ఈనెల 14న రవీంద్రభారతిలో కిమ్స్ ఆస్పత్రి వ్యవస్థాపకుడు బి.కృష్ణయ్య, సుజాత దంపతులకు అక్కినేని అన్నపూర్ణ ఆదర్శ దంపతుల జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు వంశీ ఇంటర్నేషనల్ సంస్థల వ్యవస్థాపకుడు వంశీ రామరాజు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కేవీ. రమణాచారి, సినీ నటుడు బ్రహ్మానందం తదితరులు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాటక ప్రదర్శనలు, పలువురికి పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

'ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి'

దూద్‌బౌలి: పాతబస్తీలో నిర్వహించే ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య అన్నారు. సోమవారం సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో ఉర్దూ మస్కాన్‌లో రాబోయే గణేష్ ఉత్సవాలు, మిలాద్–ఉన్–నబీ ఉత్సవాల నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ..దేశంలోనే పాతబస్తీకి శాంతి నగరంగా పేరు ప్రఖ్యాతలు వచ్చాయని.. ఇందుకు ఉదాహరణ పదేళ్లుగా నగరంతో పాటు పాతబస్తీలో ఎలాంటి మత ఘర్షణలు లేకుండా హిందూ, ముస్లింలు శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవడమే అన్నారు. ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు పీస్ కమిటీ సభ్యుల పాత్ర ఎంతోగానో ఉందన్నారు. దక్షిణ మండలం అడిషనల్ డీసీపీ జహంగీర్, చార్మినార్ ఏసీపీ రుద్ర భాస్కర్, మీర్‌చౌక్, ఫలక్‌నుమా ఏసీపీలతో ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కల్పిస్తున్న ఏసీపీ శంకర్‌రాజు

అబిడ్స్: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ బేగంపేట ఏసీపీ జి.శంకర్ రాజు పేర్కొన్నారు. అబిడ్స్ చాపెల్ రోడ్డులోని స్టాన్లీ ఇంజినీరింగ్ మహిళా కళాశాలలో విద్యార్థినులకు ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ పట్ల పూర్తి వివరాలతో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, స్టాఫ్ లైన్, స్టాఫ్‌లైన్ దాటడం, ట్రిపుల్ రైడింగ్ ఎంతో ప్రమాదకరమన్నారు. స్టాన్లీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లంకా సత్యప్రసాద్, హెచ్ఓడీ అనురాధా, డైరెక్టర్ ప్రొఫెసర్ వినయ్ బాబు, అడ్మిన్ ఆఫీసర్స్ రమేష్, గంగాధర్, టీటీఐ సిబ్బంది శ్రీధర్, కృష్ణ, చిరంజీవి, అబిడ్స్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లంకల రవికుమార్ పాల్గొన్నారు.

పురస్కారాల ప్రదానం



పురస్కారాలను ప్రదానం చేస్తున్న కేవీ రమణాచారి

సుల్తాన్‌బజార్: తెలుగు భాషా సాహిత్యాలకు యువభారతి సేవ చేస్తూనే సాహితీవేత్తల పేరిట పురస్కారాలు అందించడం మంచి పరిణామమని ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. యువభారతి, యువభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవారాయ తెలుగు భాషా నిలయంలో ఆదివారం సాయంత్రం సాహితీ వేత్త ఇరివెంటి కృష్ణమూర్తి జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఇరివెంటి కృష్ణమూర్తి పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త సుధామ, డాక్టర్ తిరుమల శ్రీనివాసాచార్య నెలకొల్పిన స్వరాజ్యలక్ష్మీ ధర్మనిధి పురస్కారాన్ని రచయిత డాక్టర్ ఎం.కె.రాముకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువభారతి అధ్యక్షుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, సాహితీవేత్త పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సోమవారం ఆయన కార్వాన్ టెలికాం నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో వీడీసీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో వీడీసీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. తారు రోడ్లకు బదులు వీడీసీసీ రోడ్లకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ముందుగా డ్రైనేజీ పనులు పూర్తయిన ప్రాంతాల్లోనే కొత్త రోడ్లు వేస్తున్నామని తెలిపారు. కార్వాన్ నియోజకవర్గానికి అధునాతన డ్రైనేజీ నిర్మాణానికి మంజూరైన రూ.292 కోట్ల పనులు చివరి దశలో ఉన్నాయని ఆయన అన్నారు. ఈ అధునాతన డ్రైనేజీ పనులు పూర్తయితే కార్వాన్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా వరద ముంపు ప్రమాదం ఉండదన్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా బాక్స్ టైప్ డ్రైనేజీ లైన్‌లను నిర్మిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల వరద నీరు సాఫీగా ముందుకు వెళ్లిపోతుందని ఇళ్లల్లోకి వర్షపు నీరు చొచ్చుకువచ్చే ప్రమాదం ఉండదని ఆయన అన్నారు. అంతే కాకుండా తాగునీటి పైప్‌లైన్లలో డ్రైనేజీ నీరు కలువకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు తాను టోలిచౌకిలోని తన కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తున్నానన్నారు. మరోవైపు ప్రతి డివిజన్‌లో ఆ ప్రాంతపు కార్పొరేటర్‌తో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలను కలుసుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ తదితరులున్నారు.

భారతీయ కళలు, సంస్కృతిని గౌరవించాలి



పురస్కారాలను అందజేస్తున్న వేణుగోపాలాచారి, వకుళాభరణం కృష్ణ మోహన్

నాంపల్లి: భారతీయ కళలు, సంస్కృతిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. సోమవారం రాత్రి నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ప్రముఖ సాంస్కృతిక, సేవా సంస్థ అర్పిత 22వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. సంస్థలు స్థాపించడం చాలా తేలికని, విలువలతో కూడిన కార్యక్రమాలను కొనసాగించడమే గొప్ప విషయమని తెలిపారు. గడచిన 22 ఏళ్లుగా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతున్న అర్పిత నిర్వాహకుడు డాక్టర్ గణమళ్ల విజయ్ కుమార్ అభినందనీయుడన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కళలకు, కళాకారులకు పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన లబ్ధ ప్రతిష్టులకు అర్పిత ఆత్మీయ పురస్కారాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, ప్రముఖ సంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, నవలా రచయిత డాక్టర్ కేవీ కృష్ణ కుమారి, ప్రముఖ చిత్ర దర్శకులు నగ్రా శివనాగు పాల్గొన్నారు.

తెలుగు వర్సిటీ కీర్తి పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలతో డాక్టర్ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి, ఆచార్య తంగెడ కిషన్ రావు

నాంపల్లి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2021వ సంవత్సరానికి గాను పలువురికి కీర్తి పురస్కారాలను ప్రదానం చేసింది. సోమవారం నాంపల్లిలోని తెలుగు వర్సిటీ నందమూరి తారక రామారావు కళా మందిరంలో కీర్తి పురస్కారాల ప్రదానోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పద్మ భూషణ్ డాక్టర్ కె.ఐ.వర ప్రసాదరెడ్డి హాజరయ్యారు. వర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో వివిధ రంగాల్లో సేవలు అందించిన 23 మంది ప్రముఖులకు పురస్కారాలను అందజేశారు.

కాంబ్లే లడ్డూ సేవలు చిరస్మరణీయం



బ్యాగులను పంపిణీ చేస్తున్న బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు

నాంపల్లి: ప్రముఖ సంఘ సేవకుడు, బీజేపీ నేత, దివంగత కాంబ్లే లడ్డూ సేవలు చిరస్మరణీయమని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం మల్లేపల్లి డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్‌లో కాంబ్లే లడ్డూ తొమ్మిదవ వర్ధంతిని పురస్కరించుకుని నిరుపేద విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్ రావు హాజరై బ్యాగుల వితరణ చేసి ప్రసంగించారు. కాంబ్లే లడ్డూ గొప్ప సంఘ సేవకులని కీర్తించారు. హైదరాబాద్ నగరంలో ఆయన అనేక సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. తండ్రి బాటలో తనయుడు కాంబ్లే నరేన్ నడుచుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 350 మంది విద్యార్థులకు బ్యాగులను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హబీబ్‌నగర్ ఎస్సై శివకుమార్, బీజేపీ నేతలు రాములు, సందీప్‌సాయి, జగన్నాథరాజు, పవన్, దండం రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు తెలపాలి



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చార్మినార్: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు తెలపాలని కోరుతూ పాతబస్తీకి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు చార్మినార్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, చార్మినార్, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల ఇన్‌చార్జి ఎన్.ఎం.నర్సింహస్వామి మాదిగ ఆధ్వర్యంలోని ప్రతినిధుల బృందం చార్మినార్‌లోని కార్యాలయానికి వెళ్లి ముంతాజ్ అహ్మద్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పెట్టీ కేసులో రెండు రోజుల జైలు

అబిడ్స్: అక్రమంగా ఆయుధంతో సంచరిస్తున్న వ్యక్తికి 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేషన్ రెండు రోజుల జైలు శిక్ష విధించారు. గుడిమల్కాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ షేక్ ముజీబ్‌ఉర్ రెహ్మాన్ తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ ఆరీఫ్ వెల్డింగ్ పనిచేస్తాడు. జిర్రా నట్రాజ్‌నగర్ ప్రాంతంలో ఉండే సయ్యద్ ఆరీఫ్ ఆయుధాన్ని పెట్టుకుని సంచరిస్తుండగా పోలీసులు అనుమానంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఈ–పెట్టీ కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. 4వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రాజేంద్రకుమార్ సయ్యద్ ఆరీఫ్‌కు రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసిరెడ్డి అమర్‌నాథ్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్, అధ్యక్షుడు వరకుమార్ గుప్తా

అబిడ్స్: సమసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి అమర్‌థ్ పేర్కొన్నారు. వాసవీ క్లబ్ హైదరాబాద్, వాసవీ సేవా కేంద్రాల ఆధ్వర్యంలో టీచర్స్ డేను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు విభాగాల ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వాసిరెడ్డి అమర్‌నాథ్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులను పలు రంగాల్లో తీర్చిదిద్దడంలో ఎంతో ఉత్తములు అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర మరపురాని ఘట్టమన్నారు. ఎమ్మెల్సీ బుగ్గారావు దయానంద్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమానికి, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వాసవీ క్లబ్ హైదరాబాద్, వాసవీ సేవా కేంద్రాలు ఎల్లప్పుడు అండగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు సర్టిఫికెట్లు అందజేసి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి.వరకుమార్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి అంబరీష్ మంచాల, కోశాధికారి అడ్డగుల్ల వెంకటేష్, వాసవీ సేవా కేంద్రం అధ్యక్షుడు అలంపల్లి రవికుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

డీటీసీఓ డాక్టర్ కల్పన కాంప్లేపై చర్యలు తీసుకోవాలి



డాక్టర్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ సయ్యద్ ముజీబ్ హుసేని

అబిడ్స్: నగర డీటీసీఓ డాక్టర్ కల్పన కాంప్లేపై చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం ముజీబ్ హుసేని కోరారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రజా ఆరోగ్య సంచాలకుడు డాక్టర్ శ్రీనివాసరావును జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్, సహకార్యదర్శి కేఆర్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఉమార్ ఖాన్, నరేష్ కుమార్ పలువురు నాయకులతో కలిసి కల్పనా కాంప్లేపై ఫిర్యాదు చేశారు. ఉద్యోగులను పలు రకాలుగా వేధిస్తున్న ఆమెపై చర్యలు తీసుకోవాలని, లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విచారణ జరిపి వెంటనే కల్పన కాంప్లేపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ ఉద్దీన్, బుల్లిగడ్డ శంకర్, ముఖింకురేసి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కలెక్టర్ అనుదీప్ దరిశెట్టికి కల్పనా కాంప్లేపై టీఎన్జీవో తరపున వెంటనే చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేసినట్లు డాక్టర్ ముజీబ్ హుసేని తెలిపారు.

గోల్కొండ ఆస్పత్రిని సందర్శించి 'షేర్ ఇండియా' బృందం

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో పరిశుభ్రత ఎంతో బాగుందని షేర్ ఇండియా ప్రాజెక్టు ఆఫీసర్ ఆర్య ఎస్ నాయర్ అన్నారు. ఆస్పత్రిలో పరిశుభ్రత, ఇన్ పేషంట్ వార్డులను తనిఖీ చేయడానికి షేర్ ఇండియా బృందం సోమవారం ఆస్పత్రిని సందర్శించింది. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్‌ఉల్లా ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రతినిధి బృందం ఆస్పత్రిలోని ఇన్‌పేషంట్ విభాగం, ఆస్పత్రి థియేటర్, ఐసీయూ విభాగాలను సందర్శించింది. ఆపరేషన్ థియేటర్, ఐసీయూ వార్డులోని పరిశుభ్రతలను చూసి ప్రతినిధి బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. కాగా పరిశుభ్రతను పాటించేందుకు తీసుకోవాల్సిన మరిన్ని పద్ధతులను ఆర్య ఎస్ నాయర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ అసూరెన్స్ మేనేజర్ నవీరా, ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ శ్రీనివాస్‌రావు, నర్సింగ్ సిబ్బంది తదితరులున్నారు.



ధూల్‌పేట్‌లో రోడ్ల మరమ్మతులు



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్: వినాయక చవితి వేడుకల దృష్ట్యా ధూల్‌పేట పరిసరాల్లో రోడ్ల మరమ్మతులు వేగవంతంగా చేపడుతున్నట్లు జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే పేర్కొన్నారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ సోమవారం ఆయనను కలిసి రోడ్ల మరమ్మతులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ.. వినాయక విగ్రహాలు తీసుకుపోయేవారికి ఏ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

అప్రెంటీస్ మేళాకు విశేష స్పందన

బహదూర్‌పురా: పాతబస్తీ తాడ్‌బన్ ప్రభుత్వ ఓల్డ్ సిటీ ఐటీఐ (ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ)లో సోమవారం పీఎంఎన్ఏఎం అప్రెంటీస్ మేళా నిర్వహించారు. ఈ మేళాలో 24 ప్రైవేటు సంస్థలు, నాలుగు ప్రభుత్వ రంగ సంస్థలు పాల్గొన్నాయి. భారత డైనమిక్‌లో 64 అప్రెంటీస్ సెలక్షన్ జరిగాయి. అభ్యర్థులకు ఆఫర్ లేటర్స్ కూడా బీడీఎల్ వారు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కూడా 24 సెలెక్ట్ చేశారు. అదేవిధంగా ప్రైవేటు కంపెనీలలో కూడా 60 మంది వరకు సెలెక్ట్ చేశారు. ప్రైవేటు కంపెనీలో 340 అప్రెంటీస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అప్రెంటీస్ మేళాకు ప్రభుత్వ ఐటీఐ బాగోగుల గురించి అడిషనల్ కమిషనర్ ఆఫ్ లేబర్ డిపార్ట్‌మెంట్ జి.గంగాధర్, టాటా టెక్నాలజీ కన్సల్టెంట్ సంస్థ నుంచి ఇస్తియా ఖాన్, హైదరాబాద్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్స్ పి.నర్సయ్యలు కొత్త టెక్నాలజీ గల కోర్సులను అడ్వాన్స్ వెల్డింగ్, అడ్వాన్స్ ప్లంబింగ్, 3డీ పెయింటింగ్, అడ్వాన్స్ రోబోటిక్స్ పెట్టడానికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా అభివృద్ధి చేయడానికి వీక్షించారు. ఈ అప్రెంటీస్ మేళాలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు సంస్థలు పాల్గొన్నాయని ప్రిన్సిపాల్ ఎస్.రేణుక, అప్రెంటీస్ అడ్వయిజర్ కె.శ్యాంసుందర్ తెలిపారు.

నాటక రంగంపై మక్కువ పెంచాలి



కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో అంతరించిపోతున్న నాటక రంగాన్ని కాపాడుకోవాలని పలువురు ప్రముఖులు అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అభినయ థియేటర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడురోజుల పాటు జరుగనున్న అభినయ నేషనల్ థియేటర్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్.చెల్లప్ప మాట్లాడుతూ.. నాటక రంగంలో యువతను భాగస్వాములను చేయాలని సూచించారు. అనంతరం బెంగళూర్‌కు చెందిన రూపాంతర సంస్థ వారిచే సోమన గుడి, నగరానికి చెందిన రంగదారా సంస్థచే ఛత్రి నాటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చెర్‌పర్సన్ దీపికారెడ్డి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్యాణి, అభినయ థియేటర్స్ వ్యవస్థాపకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల బదిలీలపై విద్యాశాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీ



చార్మినార్: తెలంగాణలో ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్, జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న అధ్యాపకుల బదిలీల విషయమై తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల అసోసియేషన్, తెలంగాణ పాలిటెక్నిక్ అధ్యాపకులు అసోసియేషన్ సోమవారం సాయంత్రం విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసి చర్చించారు. బదిలీలు లేక ఐదేళ్లుగా అధ్యాపకులు పడుతున్న ఇబ్బందులను మంత్రికి తీసుకెళ్లి తప్పనిసరిగా బదిలీలకు వెంటనే ఆదేశాలు ఇవ్వాలని.. ఎన్నికల కోడ్ వచ్చినట్లయితే అధ్యాపకులకు బదిలీలు లేకపోవడంతో చాలా నిరాశ నిస్పృహాలకు లోనవుతారన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ కళాశాల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.సురేందర్ రెడ్డి, పాలిటెక్నిక్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చక్రవర్తి, విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘాల నాయకులు కృష్ణ, రాజా, అడెపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



కేశవ్, సురేష్, శివకుమార్‌ను సన్మానిస్తున్న కమిటీ ప్రతినిధులు

జియాగూడ: ఆదిజాంబవ సంక్షేమ సంఘం నిరుపేదలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం ద్వారా అందించే విధంగా కృషి చేస్తుందని జియాగూడ డివిజన్ ఇందిరానగర్ ఆదిజాంబవ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడు మక్లగల రాజశేఖర్ (కేశవ్), ప్రధాన కార్యదర్శి గజపాగ సురేష్, కోశాధికారి బి.శివకుమార్ అన్నారు. ఆదివారం రాత్రి సంఘం కమ్యూనిటీ హాల్‌లో ఓటింగ్ బ్యాలెన్స్ పేపర్ పద్ధతిలో ఇందిరానగర్ ఆదిజాంబవ సంక్షేమ సంఘం ఎన్నికలు జరిగాయి. గెలిచిన వారిని సంఘం సభ్యులు ప్రకటించి సన్మానించారు. రాజశేఖర్ (కేశవ్) మాట్లాడుతూ.. ఆదిజాంబవ సంక్షేమ సంఘం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మాజీ చైర్మన్ రఘుపతి, మాజీ అధ్యక్షులు మ్యాతరి బాలకృష్ణ, మాజీ ప్రధాన కార్యదర్శి గజపాగ చెన్నయ్య, మాజీ కోశాధికారి సారా అనిల్‌కుమార్, జె.లక్ష్మీనారాయణ, అల్మారి కృష్ణ, చుడిబజార్ అరుంధతి సేవా మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం



భూమి పూజ చేస్తున్న ఉత్సవాల నిర్వాహకులు

చార్మినార్: ఈసారి వినాయక ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఇప్పటికే తగిన ఏర్పాట్లు చేస్తున్నామని బేలా చందులాల్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాటిల్ సదానంద్ యాదవ్, పాటిల్ శ్రీనివాస్‌యాదవ్, పాటిల్ శ్రీకాంత్‌యాదవ్ తెలిపారు. ఈ నెల 18నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం బేలాలో వినాయక మండపం ఏర్పాటు కోసం భూమి పూజ జరిగింది. ఈ సందర్భంగా సదానంద్‌యాదవ్ మాట్లాడుతూ.. పాతబస్తీలోనే అతి పెద్ద మండపాన్ని ఏర్పాటు చేసి నవరాత్రులు నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నామన్నారు. భక్తులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నర్సింగ్ జైస్వాల్, విజ్జూ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ కళాశాల ఆచార్యుడికి విశిష్ట గురు పురస్కారం



డాక్టర్ జేవీఎన్ మల్లికార్జున్‌ను పురస్కారంతో సన్మానిస్తున్న నిర్వాహకులు

చార్మినార్: ఆంగ్ల అధ్యాపకుడిగా 23 ఏళ్లగా సేవలందిస్తూ ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన సిటీ కళాశాల ఆచార్యుడు డాక్టర్ జేవీఎన్ మల్లికార్జున్‌ను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు 2023 సంవత్సరానికి విశిష్ట గురు సేవా పురస్కారంతో సత్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన అధ్యాపకులకు సరోజినీ వనితా మహా విద్యాలయ ఆడిటోరియంలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ భీమిరెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నారు. డాక్టర్ మల్లికార్జున్ బోధనతో పాటు పరిశోధనలో కూడా విశేష కృషి చేసిన ప్రఖ్యాత జర్నల్స్‌లో 20కి పైగా వ్యాసాలను ప్రచురించారు. సిటీ కళాశాలలో అకాడమిక్ కో ఆర్డినేటర్‌గా కూడా సేవలందించారు. 24 ఏళ్లుగా హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠంలో స్వచ్ఛందంగా స్పోకెన్ ఇంగ్లిష్ బోధిస్తున్నారు. తమ కళాశాల అధ్యాపకుడికి పురస్కారం రావడం పట్ల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

కార్వాన్‌లో కాంగ్రెస్ ఇంటింటీ ప్రచారం



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణ తదితరులు

గోల్కొండ: తెలంగాణలో కాంగ్రెస్ రోజురోజుకూ బలంపుంచుకుంటుందని ఆ పార్టీ కాంగ్రెస్ నాయకుడు కురకుల కృష్ణ అన్నారు. సోమవారం కార్వాన్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఇంటింటికీ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీల కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో నిరుద్యోగం పతాక స్థాయికి చేరిందన్నారు. మహిళలు, మైనార్టీలు, దళితులు, బీసీలంతా నేడు కాంగ్రెస్ వైపే ఉన్నారని ఆయన అన్నారు. చంటిబాబు, రవీందర్, ఎం.ఆర్.రెడ్డి, చంద్రశేఖర్, అబ్బుల్ అమీద్, సతీష్, యోగేందర్, షకీలా, మున్నీ బేగం, వనజ, సుజాత తదితరులున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | సీతారాంపురం బ్రాంచి (05101): డో.నెం. 3-1-1, పుబారు రోడ్డు, సీతారాంపురం, విజయవాడ, ఎపి-520010

ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతారాంపురం బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం సందరి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను [illegible] 01-10-2019 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,39,44,785.80/- [illegible] మరియు ది. 01-10-2019 నుండి [illegible] యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సీతారాంపురం బ్రాంచ్ (05101) వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా ది. 13-10-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. [illegible]

రుణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు): మెస్సర్స్ లాలాజీ ట్రాన్స్ పోర్ట్, ఫ్లాట్ నెం. టిడి-9, బ్లాక్ నెం. 4, మహేశ్వరి టవర్స్, పవర్ గ్రిడ్ ఎదురుగా, [illegible], విజయవాడ. శ్రీ దాసరి లవ కుమార్, తండ్రి: డి. రాధాకృష్ణ మూర్తి, ఫ్లాట్ నెం. 407, డి.డి.నెం. 39, 34, 254/49, [illegible] శ్రీ [illegible] రమేష్, డి.నెం. 4-76, [illegible] మండలం, కృష్ణా జిల్లా. హామీదారు: శ్రీ [illegible] వెంకట అప్పారావు, హెచ్.నెం. 1-2-709/బి-22, పద్మనాభనగర్ కాలనీ, మెహదీపట్నం, హైదరాబాద్ - 5000028

స్థిరాస్తి వివరములు

శ్రీ పి. [illegible] వెంకట అప్పారావు గారి పేరిట హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మెహదీపట్నం, [illegible] - గోల్కొండ [illegible], వార్డు నెం. 12, బ్లాక్ నెం. 2, సర్వే నెం. 29/1, 2, 3, ప్లాట్ నెం. 22 వద్ద 273.00 చ.గజాల విస్తీర్ణంలో గల భూమి [illegible] గ్రౌండ్ + ఫస్ట్ + సెకండ్ ఫ్లోర్స్, హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 21, తూర్పు: 30 అ. వెడల్పుగల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 23, దక్షిణం: పద్మనాభనగర్ కాలనీ

రిజర్వు ధర (రూ.): 2,61,13,000/- ధరావత్తు ధర (రూ.): రూ. 26,11,300/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] శ్రీ డి. జయపాల్ గారి మొబైల్ నెం. 9652520269, బ్రాంచ్ Mail ID: ubin0805106@unionbankofindia.bank [illegible]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

[illegible]

తేది: 11-09-2023 | ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి | మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి. | 9010221230 | 9010463222 | 9553955684